# ఓం శ్రీ సాయిరామ్
## పోడ్‌కాస్ట్ 231 :  అస్తిత్వము, అవ్వడం కాదు

***(ఈ అంశము మీద విషయాలను ప్రొఫెసర్ అనిల్ కుమార్ గారు రచించిన సాయి కాలేజీ అనే పుస్తకం నుండి పేజీలు 144 నుండి 150 వరకు గ్రహించబడినది)***

*********

ఒకసారి కొంతమంది విద్యార్థులు భగవాన్ వారి సమక్షంలో మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. ఆ విద్యార్థులు ఒకరి తరువాత ఒకరు వారికి భగవంతుడు ఉన్న దివ్యమైన అద్భుతమైన అనుభవాలను గురించి మాట్లాడారు.

ఆ తరువాత భగవాన్  వారి ప్రసంగంలో ఇలా చెప్పారు. గుర్తు పెట్టుకోండి . భగవంతుడు ఎన్నడూ రక్షించడు, శిక్షించడు.  అటువంటప్పుడు భగవంతుని సాన్నిధ్యానికి, అవతారమునకు అర్థమేమి? దానికి భగవాన్ ఇలా చెప్తున్నారు. బాధ, ఆనందం నా వరాలు కావు. అవి నేను ఇచ్చేవి కావు. అవి మీరు తెచ్చుకున్నవి. మీ యొక్క దుఃఖానికి, ఆనందమునకు మీరే కారణం. మీరే వాటికి బాధ్యులు. భగవంతుడు వాటికి బాధ్యుడు కాడు. అటువంటప్పుడు భగవంతుడా మీరు ఎవరు? నేను ప్రత్యక్ష సాక్షిని . భగవంతుడు నువ్వు చేసే కర్మ ఫలితం నుంచి తప్పించుకోకుండా చూస్తాడు. ఆయన నీ సుఖ దుఃఖాలకు బాధ్యుడు కాడు. అటువంటి పరిస్థితులలో దారి ఏమిటి ? మనం ఇన్కమ్ టాక్స్ కట్టవలసిన భారంతో ఉన్నప్పుడు మనకు టాక్స్ మినహాయింపు సౌకర్యం లభించవచ్చు. కానీ తప్పించుకోవడం కుదరదు. అలాగే నామస్మరణ లేదా సేవ చేసినప్పుడు బాధల నుండి కొంత విముక్తి మనం పొందవచ్చు. ఇలా చేసినప్పటికినీ ప్రజలు బాధలు మాన్పించలేము.

దానికి మన ప్రియమైన సాయి ఇలా చెప్తున్నారు. నా ప్రియమైన కుమారా బాధను అనుభవించే శక్తిని నీకు ఇచ్చాను. ప్రజలు బాధలను చిరునవ్వుతో , ఆనందంతో , ఓర్పుతో అనుభవిస్తారు. భగవంతుడు వాళ్ళతో ఉన్నాడని, సహాయం చేస్తాడని అనే నమ్మకంతో ఇష్టపూర్వకంగా ఆ కష్టాలను భరిస్తారు. భగవంతుడు ఇక్కడ ఏమి చేస్తాడు ? వారు హింసాత్మకంగా ప్రతీకార చర్యలకు ప్రతిస్పందించకుండా ఉండే ఒక ధర్మమైన వైఖరిని భగవంతుడు ఇస్తాడు. మనం భావోద్వేగం కాకుండా, మన కష్టములను శాంతంగా అనుభవించేటట్లుగా భగవంతుడు సరి చూసుకుంటాడు. ఈ సమ భావంతో మనం కష్ట సుఖములను సమాన మనస్తత్వముతో తీసుకోగలుగుతాము. అదే సరైన వైఖరి. అదే భగవంతుని కానుక.

మనలో ఎప్పుడైతే  సరైన అంగీకార స్ఫూర్తి వస్తుందో , భగవంతుని నుంచి  వచ్చే జ్ఞానాన్ని వినగలిగే గ్రహణా శక్తి వస్తుంది. పరిణితి  చెందిన వ్యక్తులు; భగవంతునికి నిజంగా అంకితమైన   వారు వ్యక్తిగతమైన అభ్యర్థనను చెయ్యరు. భగవంతుని మాటలు వినటం మాత్రమే ఎంతో సంతోషంగా అక్కడ ఉంటారు. వ్యక్తిగతమైన సమస్యలు ఉన్నప్పటికి భక్తుడు అక్కడే ఉంటాడు. ఒక నిజమైన భక్తుని ప్రవర్తన అలా ఉంటుంది. ఆ భక్తునికి బాబా వారి కృప పూర్తిగా లభిస్తుంది. భగవాన్ బాబా వారి నుంచి విలువైన జ్ఞానమనే రసం నుండి తీసుకోగల భిక్షాపాత్రగా మన హృదయం కావాలి. అప్పుడు ఒక వ్యక్తి భగవాన్ శ్రీ సాయి బాబా వారి చెంతకు ఎలా వెళ్ళాలి ? మన విధానం ఎలా ఉండాలి ? నిజమైన పద్ధతి ఏమిటంటే , మనకు ఏమి

తెలియదు అనే భావంతో గురువు దగ్గరకు వెళ్ళాలి . ఎందుకంటే ఏది తెలుసో , ఏది తెలియదో , మనకు నిజంగా తెలియదు.

అందు చేత భగవాన్ బాబా వారిని శూన్య స్థితిలో చేరి ఇలా అందాం. ఓ భగవాన్ ! నేను పూర్తిగా ఖాళీ , నాకేమీ తెలియదు. నాకు తెలిసినదంతా పోయింది. బహుశా అధ్యాత్మిక గురువు యొక్క సాన్నిధ్యంలో తెలిసినవాడిగా కాక అజ్ఞానిగా ఉండడమే ఎంతో ముఖ్యమైనది. తెలుసుకున్న దానినంతటినీ వదిలి పెట్టాలి. తనను తాను పూర్తిగా ఖాళీ చెయ్యాలి. ఆ ఖాళీ అయిన నిశ్శబ్ద స్థితిలో మనము భగవంతుని స్వరము వింటాం. తనకు ఏమి తెలియదు అనే స్తితియే నిజమైన భక్తుని తీరు.

ఒక సారి భగవాన్ కి ఎదురుగా ఉంటే మనం వినే కళను నేర్చుకోవాలి. మాట్లాడే కళను కాదు. ఎలా మాట్లాడకుండా వినాలి ? భగవాన్ స్పందించి మాట్లాడు వరకు కొంతమంది భక్తులు ప్రశ్నలు అడుగుతారు. అందువలన వారికి స్వామిని వినే అవకాశం లభిస్తుంది. ఎందుకంటే స్వామి వలె ఎవ్వరూ వివరణగా చెప్పలేరు. నిజంగా వినడం అనేది ఒక కళ మరియు అది ఎంతో పురోగతిని దోహదము చేస్తుంది. పై పెచ్చు భక్తిలో మాటలు దూరాన్ని పెంచుతాయి. గురువు గారి మాటలు అతనిని గురువు గారి దగ్గరకు చేరుస్తాయి అంటారు. భగవంతుని మాటలు ఆయనకు దగ్గరకు చేరుస్తాయి. కొన్ని సమయాల్లో అధ్యాత్మిక మార్గంలో మనలను ఇంకొకరిని అనుకరించినట్లు ప్రేరెరెపణ చేస్తుంది.

ఒకరికి తను ఎంతో గాయకుడు, లేదా క్రికెటర్ కావాలని ఆకాంక్ష ఉండవచ్చు. కానీ గొప్పవాళ్ళను అనుకరించడం తెలివి తక్కువ అవుతుంది. అనుకరణ, ఉపమానం , పోటీ అర్ధం లేనిది మరియు వ్యర్ధం , తెలివి తక్కువ కూడ. నిజానికి తనను ఇంకొకరితో ఉపమానం చెయ్యడం, పోటీ చెయ్యడం ఒక బలహీనతకు గుర్తు. కానీ మనకు మనమే గొప్పవారం. మనం ప్రత్యేకులం. మనకు ఉపమానం అక్కర్లేదు. ఇంకొకరితో పోల్చుకుంటే మన నిజమైన స్వీయ విలువను తెలుసుకోలేము. ఇంకొక్కరిలాగా ఉండే ప్రయత్నంలో మన స్వభావాన్ని మన నిజమైన స్వభావాన్ని కోల్పోతాము. మన గుర్తింపును , మన ప్రత్యేకతను కోల్పోతాము. అందుచేత ఎవ్వరినీ అనుకరించవద్దు.

ఒక సారి ఒక కాకి ఒక హంసను చూసి దాని వలె నడవడం ప్రారంభించింది. అలా విజయవంతంగా కొంత దూరం వెళ్ళినతరువాత ఆ కాకి తన స్వభావమైన నడకను మరిచిపోయింది. అందువల్ల ఆ కాకి ఒక పిచ్చిదానివలే కనిపించింది. మనలో ప్రతీ వానికి ఆలోచన శక్తి , భావనా శక్తి , పని చేసే శక్తి ఎవరికి వారికి వరంగా ఇవ్వబడింది. ఏ ఇద్దరూ ఒకలాగా ఉండరు. అది ప్రకృతి యొక్క నియమం. ప్రకృతిలో కూడ అంతే. ఏ రెండు ఆకులు, పువ్వులూ ఒక్కలాగా ఉండవు. అది అసంభవం. భిన్నత్వం జీవితం యొక్క స్వభావం. భగవాన్ ప్రకారం అంత భిన్నత్వం అయిన జీవితం లో ఒకరు ఇంకొకరిని అనుకరించడం చాలా స్వల్పమైన విషయం. అనుకరించడం లో మన సహజ గుణాన్ని పోగొట్టుకుంటాము. మనం విలక్షణమైన మరియు ప్రత్యేకమైన వారిమని అర్ధం చేసుకోవాలి. నువ్వు నువ్వే. ఈ నిజం తెలియక ఒకరితో ఒకరు పోల్చుకోవడం. పోటీ పడటం చేస్తూ ఉంటాం. మన పద్ధతిలో మనం గొప్పవాళ్ళము.

భగవాన్ ఏమి చెప్తారంటే, ఎప్పుడూ ఎవ్వరితో పోల్చకూ . సృష్టి దైవత్వం. అనుకరణ మానవత్వం. గులాబీ పువ్వు అందమైనదే, తామరపువ్వు అందమైనదే. గులాబీ తామర కానక్కర్లేదు. తామర గులాబీ కానక్కర్లేదు. ప్రతీ పువ్వు దాని విధానంలో అందమైనదే. చిన్న పువ్వు అందమైనదే, పెద్ద పువ్వు అందమైనదే. చిన్న పువ్వు పెద్ద పువ్వులా తలంచకూడదు. అలాగే పెద్ద పువ్వు చిన్న పువ్వులాగా

చేతిలో ఉంటే అమరుతాను కదా అని అనుకోకూడదు. ఇది తెలివీ తక్కువ మరియు అల్పమైన విషయం. గులాబీ , తామరపువ్వు లు వాటి వాటి విధానంలో అందమైనవే.

మనం భగవాన్ తో ఉన్నప్పుడూ పాత వన్నీ పాతి పెట్టాలి. మరిచిపోవాలి. కొంతమంది తాము పూర్వంలో ఎన్నో తప్పులు చేశామని , నాస్తికులమని గట్టిగా చెప్తారు. కానీ వాళ్ళు గతాన్ని మరిచిపోవాలి. ఎందుకంటే అది తిరిగి రాదు . భవిష్యత్తు మనకు తెలియదు. అందుచేత దాని గురించి ఆలోచన ఎందుకు ? ఒక నిజమైన భక్తుడు గతాన్ని మరిచిపోతాడు. అతను ఏమంటాడు అంటే , ఓ భగవంతుడా ! నాకు ఏమి తెలియదు. నేను నేర్చుకున్నది అంతా మరిచిపోయాను. నేను అజ్ఞానిని . అందుచేత నాకు ఏమి తెలియదని అంగీకరించడం, జ్ఞానానికి మొదటి మెట్టు. నాకు తెలియదు అంటే , దాని అర్ధం ఏమిటి అంటే నాకు కొంచెం తెలుసు అని కానీ చెప్పడం విలువలేనిది . అందు చేత నేను అజ్ఞాని అనే భావం, మనలను తెలుసుకునే మార్గం వైపు తీసుకెళ్తుంది.

ఒకడు జబ్బు పడితే దానికి మందు సిద్ధంగా ఉంటుంది కాని , తనకు జబ్బు ఉందని తెలియకపోతే, ఎవరూ సహాయం చేయలేరు. భగవంతుని అంగీకరించనంత వరకు మనం అజ్ఞానంలోనే ఉంటాం. అందుకని మనకు తెలుసుకోవ డానికి ఒక అవకాశం ఉంటుంది. లేకపోతే అది సాధ్యం కాదు. అధ్యాత్మిక రంగంలో ఎప్పుడూ ఆశయాలతో ఉండరాదు. జీవితంలో అధికారం స్థానం కొరకు నిరంతరం పోరాటం ఉంటుంది. కానీ ఆధ్యాత్మికత అంటే అయ్యేది అది కాదు. ఆధ్యాత్మికత అంటే అస్తిత్వం. అందుచేత అన్నీ ఆశయాలను వదిలి వెయ్యాలి. హోదాను మరియు గుర్తింపు అనే కోరిక అధ్యాత్మికతకు సరి అయినది కాదు. ఎందుకంటే అధ్యాత్మికతలో ఆశ అనేది ఒక నిరోధకం . ప్రాపంచిక జీవితంలో , ఆశయం మనలను విజయాలు మరియు మన లక్ష్యాలవైపు తీసుకెళ్తుంది. అధ్యాత్మిక రంగంలో మనం పూర్వమే ఏమిటో అలానే ఉండాలి. అప్పుడు ఆశ దేనికి కావాలి.

నేను అనిల్ కుమార్ నని నాకు తెలుసూ అనేది ఆశయం కాదు. ఎందుకంటే నేను పూర్వమే అనిల్ కుమార్ ని. నేను అనిల్ కుమార్ ని కావాలని ఆశయం అక్కర్లేదు. నేను ఎవ్వరినో తెలుసుకునే ఆలోచన పిచ్చి ఆలోచన అవుతుంది. అర్ధం చేసుకోవలసిన ప్రాథమిక ఆలోచన ఏమిటి అంటే నువ్వు భగవంతుడివి. తత్ త్వం అసి , అహం బ్రహ్మాస్మి నేను దేవుడిని, అయం ఆత్మా బ్రహ్మ. ప్రజ్ఞానామ్ బ్రహ్మ ఇవి మహా వాక్యాలు. ఇవి ఏమి చెప్తావంటే , నువ్వు దేవుడివి. నువ్వు దేవుడివి. ,మనం దేవుడు అని, మరియు అది పూర్వమే అని మనలో జ్ఞానం రావాలి. అది ఒక సాధించే విజయం కాదని అవగాహన ఉండాలి. అందుచేత మనం దేవుడు అవ్వము. మనం కొత్తగా అయ్యేది కాదు. మనం ముందే అది. అంటే దేవుడు. మరి కొన్ని కొత్త స్ఫూర్తిదాయక విషయాలతో మళ్ళీ కలుద్దాము. మీకందరికీ ధన్యవాదాలు. జయ శ్రీ సాయిరాం.